ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్ ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 14 నవంబరు , 2024 | పేజీలు :6


వివరాలు మెయిన్ పేజీల్లో...

గ్రూప్-3 పరీక్షా కేంద్రాల్లో పూర్తి వసతులు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ఇడిడి ఆధారంగా గర్భిణులను ఫాలోఅప్ చేయాలి

వైద్యుల ఖాళీలను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చర్యలు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలపై పిహెచ్‌సి ల వారీగా సమీక్ష నిర్వహించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ ప్రతి మండలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సి సెక్షన్ ప్రసవాలు, అదే సమయంలో ప్రయివేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవాల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మే నెల నుండి అక్టోబర్ వరకు 3206 ప్రసవాలు జరగగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1860, ప్రయివేట్ ఆసుపత్రిలో 1308 ప్రసవాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. పిఎస్ నగర్, ఎబి నగర్, అర్బన్ పిహెచ్‌సి, విలాసాగర్, కొదురుపాక, హనుమాజిపేట, బోయినిపల్లి పిహెచ్‌సి పరిధిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచే దిశగా ప్రత్యేక ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గర్భిణీ స్త్రీల ప్రసవం తేదిలను అంచనా వేస్తు జాబితా తయారు చేసుకోవాలని, ప్రసవానికి దగ్గరగా ఉన్న గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఆశా కార్యకర్తల ద్వారా 100 శాతం గర్భిణీ మహిళల ఏఎన్సి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, మహిళలకు సకాలంలో టీకాలు అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మి నారాయణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డా. వసంత రావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. పెంచలయ్య, డా. లక్ష్మి నారాయణ, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి సేవిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** రత్నాపూర్ గ్రామ శివారులో ఇద్దరు వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారని సమాచారం మేరకు మెట్‌పల్లి సిఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా అనుమానస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు సిఐ నిరంజన్ రెడ్డి బుధవారం తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. రత్నాపూర్ గ్రామానికి చెందిన కండేలా రవితేజ, కుస్తాపూర్ గ్రామానికి చెందిన శుద్దపల్లి సాయికుమార్‌ను విచారించగా వారి చేతిలో ఉన్న ప్లాస్టిక్ తనిఖీ చేయగా, అందులో గంజాయి లభ్యమైనట్లు, అదుపులోకి తీసుకుని విచారించగా గత కొంత కాలంగా నరేష్ అనే వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేస్తూ దాన్ని చిన్న చిన్న ప్యాకేట్లుగా చేసి ఒక్కో ప్యాకేట్‌కు 500 రూ.లు చొప్పున చుట్టుపక్కల వారికి అమ్ముతున్నానని తెలిపినట్లు పేర్కొన్నారు. కాగా స్వాధీనం చేసుకున్న గంజాయి పంచుల సమక్షంలో తూకం వేసి 100గ్రాముల చొప్పున ఇద్దరి వద్ద 200 గ్రాముల గంజాయి లభ్యమైందని కేసు నమోదు చేసి చర్య నిమిత్తం రిమాండ్‌కు తరలించినట్లు వివరాలు వెల్లడించారు. గ్రామాలలో యువత గంజాయికి అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయోద్దని యువతను కోరారు. గ్రామాల్లో గంజాయి అమ్మిన, సేవించిన సమాచారం అందించాలని వివరాలు గోప్యంగా ఉంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇట్టి సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కల్లులో బల్లి... బట్టిలో లొల్లి!






వివరాలు మెయిన్ పేజీల్లో...

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

# ప్రతిక్షాలుగా ప్రభుత్వంపై పసలేని ఆరోపణలు



జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతిపక్షలుగా ప్రభుత్వానిపై బురద జల్లడం తప్ప పసలేని ఆరోపణలు చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించుకోగానే ఏం చేయాలో అర్థం కానీ బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తోక కాలిన కోతుల లాగా మాట్లాడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిస్తే అందులో మూడు నెలలు ఎలక్షన్ల సమయం గడిచిందని మిగిలిన సమయంలో ఇచ్చిన హామీలను మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గానీ, రైతు రుణమాఫీ చేయడం గానీ ఉచితంగా సిలిండర్ అందించడం పెంచడం గానీ, రైతు రుణమాఫీ చేయడం గానీ ఉచితంగా సిలిండర్ అందించడం లాంటి హామీలను నెరవేర్చిందని మిగిలిన వాటిని కూడా త్వరలో నెరవేరుస్తుందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ప్రజలకు అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని ఒకసారి వారు ఆత్మ ఆలోచన చేసుకుని తమ ప్రభుత్వాలు ప్రజలకు ఏం చేశాయో ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చాయో చూసుకోవాలని ఇచ్చిన హామీలను దాదాపు 80 శాతం పూర్తి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు.

# ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అఖిల భారత 71వ సహకార వారోత్సవాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. కరీంనగర్ జిల్లాలోని సహకార సంఘాలు, సంస్థలు సహకార వారోత్సవాలను ప్రారంభించుకునే నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా స త్పతి, జిల్లా సహకార అధికారి రామానుజాచార్యులు సహకార వారోత్సవాల పోస్టర్లను కలెక్టరేట్ హాలులో ఆవిష్కరించారు. ఈ సంధర్భం గా సహకార శాఖ నిర్దేశించిన ప్రకారం అన్ని సంఘాల్లో ప్రతి రోజు సహకార వారోత్సవాల ను నిర్వహించి సహకార సంఘాల అభ్యున్నతి కి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ జిల్లా అధ్యక్షుడు(టిఎన్జీవోస్) మహమ్మద్ జలాలోద్దీన్ అక్బర్,ఎస్ప్రీత్‌ఆల్‌సింగ్, కార్యదర్శిసల్వాతిరుమలావు, తదితరులున్నారు.

## వృద్ధాశ్రమానికి ఆర్థిక సాయం



ప్రజాపక్షం/నస్పూర్ : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిసిసి ఆర్కె 5 కాలనీలో గల శ్రీ సాయి వృద్ధుల ఆశ్రమానికి ఎంపిడిసిఎల్ మంచిర్యాల జిల్లా శాఖ తరఫున బుధవారం రూ.20వేల ఆర్థిక సాయం అందజేశారు. ఎంపిడిసిఎల్ సిఎండి సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సాయం అన్ని జిల్లాలు చేస్తున్న క్రమంలో ఈ రోజు మంచిర్యాల జిల్లా ఎస్.ఈ గంగాధర్, డిఇ కైసర్, శ్రీ సాయి వృద్ధాశ్రమ నిర్వాహకులకు 20 వేల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాథ వృద్ధులకు ఆర్థిక సాయం అందజేయడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. ప్రతి నెల ఆశ్రమానికి తమ వంతుగా 20వేలు రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఇ రాజేశం, ఎడిఇ వేణుగోపాల్, నస్పూర్ ఎఇ శ్రీనివాస్, వృద్ధాశ్రమ నిర్వాహకులు లింగమూర్తి, మిట్టపల్లి మధు, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణ రావు వర్థంతి

ప్రజాపక్షం/కాగజ్ నగర్ : కాగజ్ నగర్ పట్టణంలో స్థానిక సీనియర్ సిటిజన్ల కార్యాలయంలో బుధవారం సీనియర్ సిటిజన్ సభ్యులు కాళోజీ నారాయణరావు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మౌనం వహించి, ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమకారుడు, కవి, రచయితైన కాళోజీ నారాయణ రావు వర్ధంతిని పురస్కరించుకొని వారి ఉద్యమ స్ఫూర్తిని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ, నారాయణ, కలికోట రమణయ్య, కోటేశ్వర రావు, ఆకుల నాగేశ్వర్ రావు, రాంబాబు, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంఘం అధ్యక్షుడిగా సాయికుమార్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : పట్టణంలోని శ్రీగుట్టవేంకటేశ్వర యువజన సంఘం అధ్యక్షుడిగా ఉల్లిగడ్డల సాయికుమార్‌ను ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక మహలక్ష్మి ఆలయ ప్రాంగణంలో సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు గా బండారి రాజేష్, ఉపాధ్యక్షుడిగా బండారి రంజిత్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా పల్లికొండ సాయి కుమార్,కోశాధికారిగా ధనియాల గణేష్, ఉపకోశాధికారిగా మణికంఠలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాయికుమార్ మాట్లాడుతూ బెస్తవార్ పేటలోని పురాతన శ్రీ గుట్టవెంకటేశ్వర దేవాలయను అభివృద్ధి చేస్తానని,దాతల సహాయ సహకారాలతో గుట్టపైకి మెట్లు ,ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలని పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుంది



ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : మరణించిన పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాస రావు అన్నారు. కాగజ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఎఎస్‌గా విధులు నిర్వహిస్తున్న గులాం మక్సుద్ హైమద్ ఇటీవల గుండెపోటుతో మరణించారు. మరణించిన ఎఎస్ఐ గులాం మక్సుద్ హైమద్ కుటుంబానికి బుధవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో బుధవారం రూ. 2,13,185 రూపాయల విలువ చేసే పోలీస్ కో ఆపరేటివ్ సొసైటి చెక్కును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ మరణించిన పోలీసుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజన్న, జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటి ఇంచార్జి జాఫర్ (ఎఆర్ఎస్ఐ) పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు మంచి అవకాశం



ప్రజాపక్షం/శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు పదోన్నతులు పొందడానికి మెరుగైన అవకాశాలు ఉన్నాయని సింగరేణి అధికారులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం శ్రీరాంపూర్ లోని ఏరియా స్టోర్స్, వర్క్ షాప్, సిహెచ్‌పి, జిఎం కార్యాలయం ఇతర విభాగాలలో పనిచేస్తున్న మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజూర్లు, సర్ఫేస్‌లో గల 16 డెసిగ్నేషన్ లోని ఉద్యోగాల గురించి కమిటీ సభ్యులైన ఇన్చార్జి ఎస్ఓ టు జిఎం శ్రీధర్ రావు, డివై సిఎంఓ డాక్టర్ పి.రమేష్ బాబు, ఎస్ఇ (ఐఇడి) కిరణ్ కుమార్, పిఐపి కాంతారావు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 85 మంది మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఎంచుకున్న ఉద్యోగాలకు అనుగుణంగా తగిన శిక్షణ అందించిన తర్వాత సంబంధిత ఉద్యోగాలకు పంపించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని మహిళ బదిలీ వర్కర్లు, జనరల్ మజ్దూర్లు ఉపయోగించుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం ఏరియా స్టోర్స్ మల్లయ్య, డిజిఎం ఏరియా వర్క్ షాప్ రవీందర్, డిజిఎం సిహెచ్‌పి చంద్రలింగం తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సాధన సర్వేలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా జాతీయ సాధన సర్వేలో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అన్ని మండలాల విద్యాశాఖ అధికారులకు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జాతీయ సాధన సర్వే పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 4న జాతీయ సాధన సర్వే పరీక్ష 3,6,9వ తరగతుల విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందని, విద్యార్థులను భాష గణితముతో పాటు సామాన్య, సాంఘిక శాస్త్రాలలో అభ్యసన ఫలితాలు సాధించేలా తయారు చేయాలన్నారు. అదేవిధంగా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా గురువారం నుంచి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, సకాలంలో పదవ తరగతి పాఠ్యాంశాలు పూర్తి చేయాలని, మండల విద్యాశాఖ అధికారులు ప్రతిరోజు రెండు పాఠశాలలు సందర్శించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి వెంకటేశ్వర స్వామి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసిలో భారీ చేరికలు



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ఏరియాలో వివిధ మైన్స్, డిపార్ట్‌మెంట్ లలో పనిచేస్తున్న కార్మికులు, స్పోర్ట్స్ సూపర్వైజర్ చాట్ల అశోక్, సురేష్ వారి బృందంతో కలిసి బుధవారం ఐఎన్‌టియుసి యూనియన్ లో చేరారు. మినిమం వేజెస్ చైర్మన్ జనక్ ప్రసాద్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులకు చేస్తున్న సేవలు, సమస్యల పరిష్కారాలకు ఆకర్షితులై ఏరియా వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్రావు ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసిలో చేరమన్నారు. బాలకృష్ణ, తిరుపతి, రమేష్, తులసిరామ్, ప్రసాద్, రాజేష్, రాకేష్, చారి, శ్రీకాంత్, రాజేశం, క్రాంతి, శశికాంత్, నరేన్, ప్రవీణ్ కుమార్, చంద్రకుమార్, సతీష్, సతీష్ గౌడ్, వంశీ కృష్ణ, రంజిత్ రెడ్డి, మహేష్, శ్యామ్, మధుకర్, ఉపేందర్,కిరణ్ కుమార్, శ్రీనివాస్, పోశం, నారాయణ లు యూనియన్‌లో చేరారు.

# ట్రిపుల్ ఐటిని సందర్శించిన ఎస్పీ.. విద్యార్థిని మృతి కేసుపై ప్రత్యేక దృష్టి..



ప్రజాపక్షం/ముధోల్ (బాసర) : గత మూడు రోజుల క్రితం జరిగిన స్వాతి ప్రియ విద్యార్థిని ఆత్మహత్య కేసుపై జిల్లా ఎస్పీ జానకి షర్మిల ప్రత్యేక దృష్టి సారించారు.కేసు పూర్వపరాలను తెలుసుకోవడానికి మరోమారు బుధవారం వర్సిటీకి వచ్చి ఏ ఎస్పీ అవినాష్ కుమార్,ముధోల్ సిఐ మల్లేష్,పోలీస్ సిబ్బంది తో వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న రోజు రాత్రి వచ్చిన ఎస్పీ ఘటన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన కేసు నేపథ్యంలో పోలీసులపై తీవ్ర ఆరోపణలు రావడంతో మరో మారు వచ్చి కేసును ఎంతో కీలకంగా తీసుకుంటున్నారు.విద్యార్థిని తల్లిదండ్రులు వారి పాప ఆత్మహత్యకు కారణం అధికారులేనని ఆరోపిస్తున్న నేపథ్యంలో విద్యార్థిని కాల్ డేటా వచ్చేవరకు ఆత్మహత్యకు గల కారణాలు వెలువడే వరకు అసలు నిజాలు తెలిసేటట్లు లేవు,అదేవిధంగా సూసైడ్ నోట్ ను సైతం పరీక్షించాలని విద్యార్థిని తల్లిదండ్రులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థిని ఆత్మహత్య జరిగిన రోజు విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన వర్సిటీ ప్రయివేట్ సెక్యూరిటీ పలువురిపై ఇప్పటికే కేసులు నమోదు చేశారు.విద్యార్థిని తల్లిదండ్రులు సైతం తమ పాప ఆత్మహత్యకు కారకులు వర్సిటీ అధికారులేనని పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసులపై,ట్రిపుల్ ఐటి అధికారులపై ఆరోపణలు ఉన్న కారణంగా ఈ పోలీసులకు పెద్ద టాస్క్ గా మారింది.కేసు కొలిక్కి వచ్చే వరకు వర్సిటీ ప్రాంగణం ప్రశాంత వాతావరణం లో ఉండేటట్టు భద్రత బలగాలు మోహరించారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన ఎంపిఒ



ప్రజాపక్షం/తాండూర్ : సమగ్ర కుటుంబ సర్వే లో భాగంగా బుధవారం రోజున పలు గ్రామాల్లో జరిగిన సర్వేను మండల పంచాయతి అధికారి జి. అనిల్ కుమార్ పరిశీలించారు. నర్సాపూర్ గ్రామ పంచాయతిలోని గంపనపల్లి, మాదారం, మాదారం ఇంక్లైన్, నీ లాయపల్లి గ్రామ పంచాయతీలోని ఒడ్డెరకాలనిలలో జరుగుతున్న సర్వేను పరిశీలించి సర్వేలో కుటుంబం యొక్క సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి వంటి విషయాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని అట్టి వివరాలను తప్పులు లేకుండా క్షణంగా నమోదు చేసుకోవాలని ఎన్యుమరేటర్లకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు జగదీష్, సౌందర్య,రంజిత్, తౌఫిక్, సంబంధిత ఎన్యుమరెటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితం చిత్తు.. సిఐ రాజేంద్రప్రసాద్



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : మత్తుతో జీవితం నాశనం అవుతుందని, యువత, ప్రజలు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థలకు దూరంగా ఉండాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణ సిఐ రాజేందర్ తెలిపారు. బుధవారం కాగజ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షాపు యజమానులకు, ఆటో డ్రైవర్లు, పండ్ల దుకాణదారులకు, విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ డ్రగ్స్ మీద నేటి సమాజంలో యువతరం మొగ్గుచూపుతుందని, మత్తు తీసుకోవడం వలన కుటుంబాలు వీధి పాలవుతున్నాయని, అతి చిన్న వయసులోనే ఆసుపత్రుల పాలై విలువైన జీవితాలు కోల్పోతున్నారని తెలిపారు. డ్రగ్స్‌పై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని, మత్తు పదార్థాల రవాణా, వినియోగం, అమ్మకం అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి ఉద్యోగాలు సంపాదించుకోవాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఆకాంక్షించారు. ఎస్ఐ డి కొండ రమేష్, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు మదర్ థెరిసా విద్యార్థిని



ప్రజాపక్షం/దండేపల్లి : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు దండేపల్లి మండలం కన్నెపల్లి మదర్ థెరిసా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి.నైతిక (8వ తరగతి) ఎంపిక అయ్యిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ జార్జ్, మేనేజర్ షైన్, కరస్పాండెంట్ లింటో, పిఇటి సుద్దాల దీపిక తెలిపారు. అక్టోబర్ నెల 3,4,5, వ తేదీలలో దన్నాడ గ్రామం నారాయణ పేట జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపిక అయిందని ఈ నెల 15 నుండి 19 వరకు న్యూఢిల్లీలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననుందని వారు తెలిపారు. ఈ సందర్భగా ప్రధానోపాధ్యాయులు, మేనేజర్, కరస్పాండెంట్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉచితంగా మధుమేహ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ప్రజాపక్షం/తాండూర్ : వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండలంలోని ఐబి కేంద్రంలోని శ్రీ సాయి ల్యాబ్ నందు షుగర్ (మధుమేహం) వ్యాధి నిర్ధారణ కోసం షుగర్ టెస్ట్ ఎఫ్‌బిఎస్, పిఎల్‌బిఎస్ బ్లడ్ షుగర్ పరీక్షలు ఉదయం 7గంటల నుంచి రాత్రి 9.30 నిమిషాల వరకు ఉచితంగా చేయబడుతుందని ల్యాబ్ నిర్వాహకులు చంద్రశేఖర్ అన్నారు. ఈ విషయాన్ని గ్రహించి ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రజలను ఆయన కోరారు .

## సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ..



ప్రజాపక్షం/నేరడిగొండ : బోథ్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల 20 మంది లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆసుపత్రులలో అయిన ఖర్చుల సహాయ నిమిత్తం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాద వశత్తు జరిగే ఆపదలను ఎవరు ఊహించలేము అటువంటి కష్టకాలంలో పేద ప్రజలకు అనుకోని సంఘటనలు జరిగి ఆసుపత్రుల పాలై బిల్లులు చెల్లించలేక నానా అవస్థలు పడడాన్ని చూసి ప్రజల పెద్దదిక్కుగా ముఖ్యమంత్రి సహాయనిధిని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు,మాజీ ఎంపీపీ రాథోడ్ సురేందర్,నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేను పరిశీలిస్తున్న నోడల్ అధికారి..



ప్రజాపక్షం/ముధోల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే యుద్ధ ప్రాతిపదకన కొనసాగుతోంది. బుధ వా రం నోడల్ అధికారి శ్రీకాంత్ మండల కేంద్రం తో పాటు మండలంలోని తరోడా గ్రామంలో చేపడుతున్న సర్వే ను పరిశీలించారు. ఎలాం టి తప్పిదాలకు తావివ్వకుండా సర్వేను చేపట్టాని సర్వే చేపడుతున్న సిబ్బందిని సూచించా రు. నిర్దేశించిన గడువులోగా పూర్తయేటట్లు సర్వే చేపట్టాలని ఆదేశించారు. సర్వే లో పా ల్గొన్న సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయండి




ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : పెద్దపల్లి జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేసిన టాస్క్ రీజినల్ సెంటర్ లొ రీజినల్ డైరెక్టర్ గంగాధర్, టాస్క్ జిల్లా కోర్డినేటర్ డాక్టర్ కౌసల్య సింగ్ మరియు ట్రైనింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ లను మర్యాదపూర్వకంగా కలిసి మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ ఇన్చార్జ కె.వెంకటేశ్వర్లు కళాశాల టాస్క్ ఇన్చార్జి డాక్టర్ ఊట్ల శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజులలో పిల్లల ఉజ్జల భవిష్యత్తుకు, ఉద్యోగ కల్పనకు తమ వంతు కృషి చేయాలని కోరారు. అలాగే తాము చేయబట్టబోయే ప్రతి కార్యక్రమంలో మదర్ తెరిసా కళాశాల ప్రోత్సాహం ఉంటుందని కళాశాల చేర్మెన అడవెల్లి నవీన్ కుమార్ , డైరెక్టర్ నవత, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి శ్రీనివాస్ తెలిపారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వేదం స్కూల్ విద్యార్థులు








ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఇంటర్ డిస్టిక్ సబ్ జూనియర్ ఉసు ఛాంపియన్షిప్ 2024 వేదం విద్యార్థుల ప్రతిభ హైదరాబాద్లోని హస్తినాపురంలో భవిష్య ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగిన ఇంటర్ ది డిస్టిక్ సబ్ జూనియర్ వేదం గ్లోబల్ స్కూల్ నిర్మల్ కు చెందిన అండర్ 12 క్యాటగిరీలో అనన్య ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ ని సాధించింది అంతేకాకుండా అండర్ 14 క్యాటగిరీలో శృతి ప్రియ, ఆ యుష్ ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ ని సాధించారు.అదేవిధంగా ఉత్తమ ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించారు.వీళ్ల డిసెంబర్ 1నుండి 6వ తేదీన పంజాబ్లోని చుంబస్ డిస్ట్రిక్ట్ లో జిరిగే జాతీయస్థాయిలో పాల్గొంటారని నిర్వాహకులు తెలియజేశారు. అంతేకాకుండా అండర్ 12, 14 క్యాటగిరీలో వేదం గ్లోబల్ స్కూల్ కి చెందిన లాస్య 7వ, చరణ్ 5వ మణికర్తిక్ 6వ,తనుశ్రీ 7వ,తరగతి వైష్ణవి వర్షిత్ కే.కృష్ణ, మనస్విని, స్వీకృతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సిల్వ ర్ మెడలను సాధించారు. అంతేకాకుండా లిఖిత ప్రసన్న అన్విత సృజై అసిఫ్ కాన్సర్ పథకాన్ని సాధించారు. సుమారుగా 700 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలో మన నిర్మల్ నుండి మూడు గోల్డ్ ఆరు సిల్వర్,ఏడు బ్రాంచ్ సాధించి రాష్ట్రంలోనే ఛాంపియన్గా నిలిచారు.వీళ్ళ కోచ్ అయినటువంటి సాయినాథ్ ని నిర్వాహకులు ప్రత్యేకంగా అభినందించారు. మీ ఈ విద్యార్థులకు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల,నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే ఉత్తమ ప్రతిభ కనబరిచి నందుకు విదాయర్థులను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో కూడా అనేక అవాంతరాలను ఎదుర్కొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పిల్లలతో తన అనుభవాలను పంచుకున్నారు.

## కౌలు రైతులను గుర్తించాలి..



ప్రజాపక్షం/నేరడిగొండ : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కౌలు రైతులను గురించాలని బుధవారం రైతు స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బోర్రన్న తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఖరీఫ్ పంట కాలము మొదలై ఇప్పటివరకు ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ మొదలు పెట్టలేదని జనవరి నెలలో ప్రజా పాలనలో కూడా కౌలు రైతులను గుర్తిస్తామని ఉమ్మడి జిల్లా మొత్తం 2 లక్షలకు పైగా దరఖాస్తులు నమోదయ్యాయని వాటికి అతిగతి లేకుండా పోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం 2011 లో కౌలు సాగుదారులను గుర్తించి ఎల్ ఇ సి కార్డులను ఇచ్చేట్టు భూ అధికృత సాగుదారుల చట్టం తెచ్చిందని ఈ చట్టం గత ప్రభుత్వంలో అమలుకు నోచుకోకపోవడంతో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని వాపోయారు.ఇప్పటికైనా కౌలుదారులను గుర్తించి రైతు రుణమాఫీ,రైతు భరోసా,లాంటి పథకాలను వర్తింపజేయాలని రైతు స్వరాజ్య ఆధ్వర్యంలో విన్నవించుకుంటున్నామని అన్నారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కౌలు రైతుల సమస్యలపై అసెంబ్లీలో లేవనెత్తి చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో మాతృ మరణాలను తగ్గించాలి



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా వ్యాప్తంగా మాతృ మరణాలను తగ్గించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్ అన్నారు.బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో ఆశ నోడల్ అధికారులు,పర్యవేక్షక సిబ్బందితో వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో మాతృమరణాలను నివారించడానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా అధిక ప్రమాదంగా ఉన్న గర్భవతులను ముందుగానే గుర్తించి అవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సేవలను అందించాలని కోరారు.అధిక ప్రమాదం గల గర్భవతులను ప్రసవం అయ్యేవరకు నిరంతరం వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తూ అవసరమైన సేవలను అందించాలని ఆదేశించారు.జిల్లాలో ఈ నెల 12 నుండి ఫిబ్రవరి 28 వరకు జరుగనున్న సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైజ్ న్యూమోనియా సక్సెస్ఫుల్లి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని,ముఖ్యంగా న్యూమోనియా వ్యాధి నివారించడానికి,వ్యాధి వ్యాప్తిని అరికట్టడానికి విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని,తద్వారా న్యూమోనియా వల్ల 05 పిల్లల్లో జరిగే మరణాలను అరికటాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ సౌమ్య,డిపిహెచ్ఎన్ఓ సాయమ్మ,డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి బారే రవీందర్,కమ్యూనిటీ ఆరోగ్య అధికారులు,ఆరోగ్య విస్తరణ అధికారులు,ఆశ నోడల్ అధికారులు,డాటా ఎంట్రీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 17 బాలుర క్రికెట్ సెలక్షన్స్ కార్యక్రమం





ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ క్రికెట్ అకాడమీ లో బుధవారం జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ అండర్ 17 బాలుర క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించారు.ఇటి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరయ్యారు.అనంతరం నేషనల్ ప్లేయర్ దిపు ను అభినందించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.ప్రపంచంలో క్రేజ్ ఉన్న క్రీడా క్రికెట్,బ్యాటర్,బోలర్,ఫీల్డర్,వికెట్ కీపర్,అల్ రౌండర్ ఇలా అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తేనే జట్టు సంపూర్ణంగా విజయం సాధిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో ప్రతిభ కనబరుస్తూ,రాష్ట్ర స్థాయి,జాతీయ స్థాయిలో పోటీ చేసిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కోటాలో ఇంటర్ పై చదువు లకు మంచి కళాశాల గాని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాధించు కొనుటకు,రెండు శాతం రిజర్వేషన్ కల్పించందని,ప్రత్యేకంగా రాష్ట ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేసి,వివిధ రకాల క్రీడాకారులకు ఉచితంగా వసతి కల్పిస్తు శిక్షణ ఇస్తున్నారని మిలో ఉన్న ప్రతిభను వెలికితిస్తూ మీరు ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ పేరు ప్రతిష్టలు సంపాదించి భవిష్యత్తు ను బంగారం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండ్రత్ రమణ,నిర్మల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్రెడ్డి,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్మల్ సెక్రటరీ రవీందర్ గౌడ్,మాజీ స్కూల్ గేమ్స్ వైవి రమణా రావు,కోచ్ సుదర్శన్ అదేవిధంగా జిల్లా స్థాయి క్రికెట్ సెలక్షన్స్ అర్గనైజర్ సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్,ఇతర పాఠశాల నుంచి వచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు,పలువురు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు ప్రశంసా పత్రాల అందజేత..



ప్రజాపక్షం/ముధోల్ : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా జోనల్ క్రీడోత్సవాలు జరుగుతున్నాయి.అట్టహాసంగా ప్రారంభమైన క్రీడలలో ఆదిలాబాద్,నిర్మల్,నిజామాబాద్,జగిత్యాల్,కామారెడ్డి జిల్లాల విద్యార్థులు పాల్గొని తమ తమ సత్తా చాటుతున్నారు. క్రీడలలో ప్రతిభ చాటుతున్న విద్యార్థులకు బుధవారం జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి ప్రశంసా పత్రాలను అందజేశారు.గత మూడు రోజులుగా జరుగుతున్న జోనల్ క్రీడలతో పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. 2014 తర్వాత నేటి సంవత్సరం జోనల్ క్రీడలకు ముధోల్ వేదికగా నిలవడం గర్వించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా నర్సింహారెడ్డి అన్నారు.క్రీడలు ప్రతి ఒక్కరిలో సోదరభావం మేల్కొల్పడంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.ఇటి క్రీడలలో జోనల్ పరిధిలోని 12 గురుకుల పాఠశాలల 1020 మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపుతున్నారు.క్రీడలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ప్రధానోపాధ్యాయులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీవో ప్రశాంతి,వివిధ పాఠశాలల పిఈటిలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని దర్యాపూర్ గ్రామానికి చెందిన తిత్తుల రాజేశ్వరి వెంకట రాజం పుత్రుడు సురేందర్ ప్రత్యూష మంథని పట్టణంలోని ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్ లో బుధవారం నిర్వహించిన వివాహ వేడుకల్లో ముఖ్య అతిథిగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్య, చంద్రమౌళి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రావు, సర్పంచ్ ల పురం మాజీ మండల అధ్యక్షుడు నూనె కుమార్ తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



ప్రజాపక్షం/ముత్తారం : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు, ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని డిఎల్పిఓ సతీష్ కుమార్ ఆదేశించారు. ముత్తారం మండలంలోని పారుపల్లి, శాలగుండ్లపల్లి, హరిపురం గ్రామాల్లో చేపడుతున్న సర్వేను ఎంపీడీవో తో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వేసిన స్టిక్కర్లను పరిశీలించి సర్వేకు సంబంధించిన ప్రొఫార్మాను పరిశీలించారు. సర్వే లక్ష్యాలను నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్లపై ఉందన్నారు. ఏ ఇంటినీ వదిలిపెట్టొద్దని, అందుబాటులో లేనివారి వద్దకు మరోసారి వెళ్లి సర్వే వివరాలు సేకరించాలని డి ఎల్ పి ఓ సర్వే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్,ఎంపీఓ కిరణ్, ఎన్యుమరేటర్లు, అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు తోపాటు తదితరులున్నారు.

## సర్వేను పరిశీలించిన ప్రత్యేక అధికారి



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో జరుగుతున్న సర్వేను బుధవారం డిఆర్డిఓ, ఇబ్రహీంపట్నం ప్రత్యేక అధికారి రఘువరన్ పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రజలు సహకరించాలని అపోహలు పెట్టుకుని సర్వేకు తప్పుడు సమాచారం ఇవ్వద్దని సూచించారు. సర్వే చేసినప్పుడు తప్పులు లేకుండా చూసుకోవాలని ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఆయనతో పాటు ఇబ్రహీంపట్నం ఈవో రామకృష్ణ, ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దగాకోరు...మోసగాడు మంథని ఎమ్మెల్యే

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : అనేక అబద్దాలు, మోస పూరిత మాటలతో అధికారంలోకి వచ్చిన మంథని ఎమ్మెల్యే దగాకోరు...మోసగాడు అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని 2023లో ప్రధాన మంత్రికి, ముఖ్యమంత్రికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు. అయితే నేషనల్ హైవే నిర్మాణంలో నియోజకవర్గంలో వందల ఎకరాల్లో భూములు పోతున్నాయని, అందులో మంథని మండలం పుట్టపాక ప్రధాన రహదారి పక్కనే ఉన్న భూములకు ప్రస్తుతం కోటి రూపాయల విలువ ఉందన్నారు. ఈ క్రమంలో మంథని ఎమ్మెల్యే రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలని లేఖ రాసి పత్రికల్లో వేయించుకున్నాడని ఆయన అన్నారు.అయితే ప్రధాన మంత్రికి రాసిన లేఖ తెలుగులో రాయడం విడ్డూరంగా ఉందని, కేంద్రానికి ఎవరైనా లేఖ రాస్తే తెలుగులో రాస్తారా అని ఆయన విమర్శించారు. కనీసం కలెక్టర్‌తో చర్చించి



నిర్వాసితులకు ఎలా చేస్తే న్యాయం జరుగుతుందని సమీక్ష చేయలేదన్నారు. భూసేకరణ విషయంలోనే నిర్వాసితులకు న్యాయం జరుగకపోవడంతో కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై ప్రజలు ఎదురుతిరిగారని అన్నారు. లగచర్ల సంఘటనలో కుట్ర జరిగిందని, ఎవరిని వదిలిపెట్టమని ప్రకటనలు చేయడం కాదని, నిర్వాసితులకు న్యాయం చేయాలనే ఆలోచన చేయాలని ఆయన హితవు పలికారు. లగచర్ల ఘటనలో అందరిపై కేసులు పెడుతామని అంటున్నారని, అసలు కేసులు పెట్టాల్సి వస్తే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై పెట్టలన్నారు. నాటినుంచి నేటి వరకు ప్రజలను మోసం చేసి దగా చేసిన కాంగ్రెస్ నాయకులపై చీటింగ్ 420 కేసు పెట్టాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సైతం నేషనల్ హైవే నిర్మాణ విషయంలో నిర్వాసితులకు న్యాయం చేసేలా చూడాలని, ఎమ్మెల్యే చెప్పినట్లు చేస్తామని ఆయన మాటలు వింటే ప్రజల తిరుగుబాటు తప్పదన్నారు. ఆనాడు నిర్వాసితులకు రూ.25లక్షల పరిహారం ఇవ్వాలని లేఖ రాస్తే ప్రజల నమ్మారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈనాడు అది మన పరిధిలో లేదు కేంద్రం పరిధిలో ఉందంటూ దాటవేస్తున్నాడని, పరిహారంలో కూడా ఎంతో మంది కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని ఆయన వివరించారు. ఇప్పటికైనా అధికారులు నేషనల్ హైవే నిర్వాసితులకు ముందుగా మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించి ఫీల్డ్‌లోకి రావాలన్నారు. అలాగే మంథని ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే నిర్వాసితులకు ఎకరాకు రూ.50లక్షలు ఇప్పించాలని, అలాగే ఇండ్లకు సైతం సరైన కొలతలు తీసి నష్టపరిహారం ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, అత్తె చంద్రమౌళి, ప్రకాష్ రెడ్డి,మధు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యా నికేతన్ విద్యార్థులు

ప్రజా పక్షం/పెద్దపల్లి టౌన్ : ఈ నెల 7 వ తేది నుండి 9 వ తేది వరకు తెలంగాణ నెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ లో నిర్వహించిన 7 వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ మరియు 3 వ తెలంగాణ ఫాస్ట్ 5 సబ్ జూనియర్ నెట్ బాల్ చాంపియన్షిప్ 202425 లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 9 వ తరగతి విద్యార్థులు బండి చరణ్, పెగడ శ్రీశాంత్ లు పాల్గొని ప్రశంసా పత్రాలు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. తద్వారా పిల్లలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండటం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్థాయి ప్రశంసా పత్రాలు సాధించిన విద్యార్థులను, పిఇటి స్రవంతి, రాజు, అనిల్ లను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ అభినందించి, జాతీయ స్థాయి లో కూడా రాణించి పతకాలు సాధించి పాఠశాలకు, తద్వారా జిల్లాకు పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, పి .ఈ .టీ స్రవంతి, రజియుద్దీన్ పాల్గొన్నారు.

## రేపు ఎడపల్లి మండలానికి మంత్రి జూపల్లి రాక



ప్రజాపక్షం/ఎడపల్లి: రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నిజామాబాద్ జిల్లాలో రేపు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులు అప్రమత్తం అయ్యారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి పర్యటన ఎడపల్లి మండలంలో సైతం ఉందనున్నట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో తెలిపారు. ఈ మేరకు బుధవారం ఠాణాకలాన్ గ్రామ శివారులో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటనపై సమాచారం ఇచ్చారు. మంత్రి పర్యటన నేపథ్యంలో సొసైటీ చైర్మన్, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సొసైటీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాం పరిశీలన

ప్రజాపక్షం/సోన్ : మండలంలోని న్యూ వెల్మల్ గామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం నిర్మల్ జిల్లా ఎఫ్.ఎస్.సీ.ఎస్ చైర్మన్ ధర్మాజీ గారి రాజేందర్ పరిశీలించారు.ఇక్కడ జరుగుతున్నటువంటి పనితీరుని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఏఈఓ ఉమామహేశ్వర్ వద్ద యక్క తేమశాతాన్ని యంత్రం ద్వారా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డి.ఎస్.పి

ప్రజాపక్షం/లక్ష్మ ణచందా : వార్షిక తనిఖీలలో భాగంగా నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి,బుధవారం లక్ష్మ ణచందా పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా సోన్ సిఐ శ్రీనివాస్,డి.ఎస్పీ గంగారెడ్డికి పూలమొక్కను అందించి స్వాగతం పలికారు.అనంతరం పోలీసు సిబ్బందిచే వారు గౌరవ వందనం స్వీకరించారు.పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులను,పెండింగ్ కేసులను తనిఖీ చేశారు.లాకప్,రికార్డులను భద్రపరిచే గధులను శుభ్రంగా ఉంచాలని పోలీసు సిబ్బందికి సూచించారు.సంవత్సరంలో నమోదైన కేసుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో స్నేహపూర్వకంగా మాట్లాడాలని,ప్రతి దరఖా



స్తును ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలను అరికట్టాలని పోలీస్ సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సుమలత,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం..

ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని పద్మావతి నగర్ కాలనీలో గల లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా జరిగింది.కార్తీక మాసం సందర్భంగా కార్తీక శుద్ధ ద్వాదశి ఉత్తర ప్రాంతకాల పూజలు యాగశాల ప్రవేశము జరిగాయి.ఈ కార్యక్రమానికి మహా యజ్ఞాచార్యులు చక్రపాణి వాసుదేవాచార్యులు,చక్రపాణి నరసింహ మూర్తి లా ఆధ్వర్యంలో భాజా భజంత్రీలు మంత్రుచ్చరానాలతో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఖానాపూర్ మండలంలోని భక్తులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆలయ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.తదనంతరం మహా అన్నదాన కార్యక్రమము నిర్వహిచడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## కేజీబీవీలో పని చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ప్రగతిశీల కేజీబీవీ నాన్‌టీచింగ్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారిని కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కొత్తగా ఇటీవల విడుదలైన ఎఎన్ఎం పోస్టుల భర్తీలో కేజీబీవీలో పని చేసిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలకే వీరు పని చేశారన్నారు. రిటైర్మెంట్ వయస్సు 65 ఏళ్లకు పెంచాలని, 61 సంవత్సరాలు నిండిన వారిని తొలగించిన విషయంలో వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకే ప్రాధాన్యం ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందివ్వాలన్నారు. అన్ని కేజీబీవీల్లో పనిభారం పెరిగిందని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక బస్సులు

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఉత్తర తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మండలంలోని లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మి నర్సింహాస్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నవంబర్ 15 నుంచి 17 వరకు బ్రహ్మోత్సవాలు టిజిఎస్ ఆర్టీసీ ఆర్మూర్, నిజామాబాద్, ధర్పల్లి, సిరికొండ నుండి లింబాద్రి గుట్టకు ప్రత్యేక బస్సులను నడుపబడుచున్నవని ప్రయాణీకులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని శ్రీలక్ష్మి నర్సింహస్వామి వారి ఆశీస్సులు పొంది సురక్షిత సుఖవంతమైన ప్రయాణంతో వారి గమ్యస్థానాలకు చేరాలని టిజిఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జానిరెడ్డి తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ధర్పల్లి మండలం గోవింద్‌పల్లిలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి 12వ వార్షికోత్సవం సందర్భంగా 21 నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని 23న స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్నామని కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ ఆర్.భూపతిరెడ్డిని కలిసి స్వామివారి కళ్యాణానికి హాజరు కావలని కమిటీ సభ్యులు ఆహ్వానించారు. కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్నబాల్‌రాజ్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, నాయకులు చెలిమెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని పలువురు అధికారులకు వినతి..



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు హైదరాబాద్ లోని పలువురు అధికారులను కలిసిన మున్సిపల చైర్మన్ రాజురా సత్యం,సీడీఎంఏ కార్యాలయంలో డైరెక్టర్ శ్రీదేవిని కలిసి ఖానాపూర్ పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల కొరకు నిధులను మంజూరు చేయాలని అలాగే సీడీఎంఏ జాయింట్ డైరెక్టర్ ఖానాపూర్ పట్టణవాసి బోనగిరి శ్రీనివాస్‌రావుని కలిసి ఖానాపూర్ మున్సిపాలిటీలీఓ పట్టణం పెద్దగా కావడంతో పనులు చేయడానికి పారిశుద్ధ్య కార్మిక సంఖ్య తక్కువ ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్నామని నూతనంగా ఖానాపూర్ పట్టణ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు నిర్వహించడానికి నూతనంగా 21 మంది కార్మికులకు అనుమతి ఇవ్వాలని కోరారు.వ్యవ



సాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీ బాయిని కలిసి ఖానాపూర్ పట్టణంలో నూతనంగా నిర్మించబోతున్న అమృత్ టు స్కీం కింద మంజూరు అయినటువంటి వాటర ట్యాంక్ నిర్మాణం కొరకు ఖానాపూర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో స్థలంను కేటాయించాలని కోరారు.అనంతరం టియుఎఫ్ఐటిసి చైర్మన్ని కలిసి టియుఎఫ్ఐటిసి ఫండ్స్ నుండి ఖానాపూర్ పట్టణానికి మున్సిపల చైర్మన్,వారి వెంట కౌన్సిలర్స్ నాయకులు పరిమి సురేష్,అమానుల్లా ఖాన్,మున్సిపల్ కమిషనర్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగస్నానానికు వెళ్లి యువకుని మృత్యువాత



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : ఒక్కగానొక్క కుమారుడు ఉన్నత చదువులు చదివి తమకు అండగా ఉంటాడనుకున్న ఆ తల్లికి గంగాస్నానంకు వెళితే తీరని వేదన మిగిల్చింది. కార్తీకమాసం సందర్భంగా తడ్‌పాకల్‌లో గంగస్నానానికి వెళ్లి యువకుడు మృత్యువాత పడ్డాడు. వివరాల్లోకి వెళితే మాక్లూర్ మండలం మానిక్‌భండార్‌కు చెందిన 17 సంవత్సరాల ఉమ్మాయి రాంచర్ తల్లి గంగామణితో కలిసి ఏర్గట్ల మండలం తడ్‌పాకల్ నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ నీటిలో పడి గల్లంతయ్యాడు. కళ్లెదుటే కుమారుడు మరనించటంతో తల్లి గంగామణి షాక్‌కు గురైంది. రాంచరణ్ మృతితో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

## ప్రతిష్టాపన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండలంలోని గొర్రెపల్లి గ్రామంలోని మహాదేవుని ఆలయ ఆవరణలో దాతల సహకారంతో బుధవారం ఏర్పాటు చేసిన ధ్వజస్థంభం ప్రతిష్టాపన వేడుకల్లో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు. వందలాది సంఖ్య లో భక్తులు మహాదేవుని దర్శించుకుని పూజ లు చేపట్టారు. అనంతరం గ్రామాభివృద్ధి క మిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహాఅన్నదాన కార్యక్రమాన్ని జరిపించారు. అదే విధంగా మల్లాపూర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోడూరి భిక్షపతి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధు లు భక్తులు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయ అభివృద్ధికి విరాళం



**ప్రజాపక్షం/చొప్పదండి:** పట్టణంలోని సా యిబాబా ప్రధాన ఆలయ అభివృద్ధికి చొప్ప దండి పట్టణానికి చెందిన కీ.శే సిరిపురం నాగభూషణం, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కుమా రుడు సుమన్ ప్రశాంతి దంపతులు రూ.51, 116 రూపాయలను అందజేసి భక్తి ని చాటు కున్నారు. ఈ సంధర్భంగా ఆలయ చైర్మన్ గుర్రం హనుమంతరెడ్డి మాట్లాడుతూ ఆల య అభివృద్ధిలో భాగంగా ఎవరైనా భక్తులు ట్రస్టు సభ్యులుగా చేరాలనుకుంటే ఆలయ ట్రస్టు కమిటీకి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు కోశాధికారి దండె లింగన్న, జాయింట్ సెక్రటరీ దూస రాము, కార్యవర్గ సభ్యులు దోస లక్ష్మిన ర్సయ్య తదితరులున్నారు.

## మద్నూర్ ఏఎంసీ చైర్మెన్‌గా జి.సౌజన్య

**ప్రజాపక్షం/బిచ్కుంద:** మద్నూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జుక్కల్ మండలంలోని పెద్దఏడ్గి గ్రామానికి చెందిన జీ.సౌజన్యను నియమిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. జుక్కల్ ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన మద్నూర్ మార్కెట్ కమిటీ దళిత మహిళలకు రిజర్వు కాగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతా రావుకు నమ్మిన బంటు అయిన అయిల్వార్ రమేష్ సతీమణి జి.సౌజన్యకు చైర్‌పర్సన్ పదవి దక్కింది, అదేవిధంగా వైస్ చైర్మెన్‌గా మొన్నాపవార్ పరమేష్ నియామకమ య్యారు. ఈ మేరకు వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి రఘునందన్‌రావు ఉత్త ర్వులు జారీ చేశారు. వైస్ చైర్మెన్‌గా డోంగ్లి మండలం మొగ గ్రామానికి చెందిన పరమే ష్‌తో పాటు 11 మంది డైరెక్టర్లను నియమిం చారు. వారితో పాటు ఇద్దరు ట్రేడర్లు, నలు గురు ఎక్స్ అఫీషియో సభ్యులను కార్యవ ర్గంలో నియమించారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా నాంపల్లి తిరుపతి



**ప్రజాపక్షం/శంకరపట్నం:** హుజురాబాద్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా శంకర పట్నం మండలం కాచాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి తిరుపతిని నియామకమ య్యారు. ఈ సంధర్భంగా మండల కేంద్రంలో విలేకురుల సమావేశంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ 18 మంది సభ్యులతో కమిటీ వేయడం జరిగిందని, ఈ కమి టీలో కేశవపట్నం గ్రామానికి చెందిన రైస్‌మిల్ వ్యాపారి తణుకు ప్రభాకర్ డైరెక్టర్‌గా నియామకమైనట్లు పేర్కొన్నారు. ఈ సంధర్బవంగా నాంపల్లి తిరుపతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజవకర్గ ఇంచార్జ్ ప్రణవ్‌లకు కృతజ్ఞతలు తెలియజే శారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దుర్గపు తిరుపతి, నాయకులు బండారి తిరుపతి, కనుకుంట్ల శంకర్, సదానందం తది తరులున్నారు.

## బిజెపి సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** బిజెపి కార్యకర్తలందరూ సంస్థాగత నిర్మాణానికి కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఉపా ధ్యక్షుడు రంగు భాస్కరాచారి పిలుపునిచ్చారు. ఇల్లంద కుంట మండల కేంద్రంలో బిజెపి సంస్థాగత ఎన్నికల వర్క్ షాప్ భాగంగా బిజెపి మండలాధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహిం చారు. ఈ సంధర్బంగా ముఖ్య అతిధిగా హాజరైన రంగు భాస్కరచారి మాట్లాడుతూ బూత్‌స్థాయి, ఆ పై నాయకులు రిఫరల్ కోడ్‌పై 100 సభ్యత్వాలు తప్పకుండా నిర్దిష్ట సమ యంలో పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అంతం ఎల్లారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, గుత్తికొండ రాంబాబు, తరిగొప్పుల రమేష్, కొత్త శ్రీనివాస్, మట్ట పవ న్‌రెడ్డి, కందాల రాజేందర్, ఉప్పు దుర్గయ్య, తుపాకుల సతీష్, చదువు సాయిరెడ్డి, నల్గొండ వినయ్, గురుకుంట్ల అనిల్, పుట్ట శ్రీధర్, రమేష్, గురుకుంట్ల సంజీవ్, రాకేష్, సంతోష్, కనుమల్ల రాయమల్లు, కండె స్వామి, దాసు, బి.గణేశ్, అనిల్, సాయికుమార్, సునిల్, లింగారెడ్డి, రమేష్, చింటు తదితరులున్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి




**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధరలోని ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌తో జాతీయ న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో న్యాయం అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిధిగా కరీంనగర్ సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ హాజరై మాట్లాడారు. చట్టం ముందు అందరూ సమానమేనని, చట్టానికి కులం, మతం, లింగం, వర్ణం అనే బేదాలు లేవన్నారు. ప్రతి పౌరునికి సంక్షేమమే చట్టం యొక్క ముఖ్య విధి అని తెలియజేశారు. విద్యార్థులు తమకు ఎదురైనటువంటి సమస్యల పట్ల ఏ విధంగా మెల కువతో ఉండాలని, చట్టాలను ఎలా ఆశ్రయించాలో తెలి యజేశారు. విద్యార్థులు తప్పుడు మార్గాల్లో నడవకుండా ఉన్నత చదువులపై శ్రద్ధ వహించాలని తెలిపారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ మహేష్, గంగాధర మండల పోలీసు అధికారి ఏఎస్ఐలు అతిధులుగా హాజర య్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనా రాంజనేయ, ఎస్ఎస్ఎస్‌పిఓఎల్ సురేష్, అధ్యాపక బృందం, ఆఫీసు సిబ్బంది తదితరులున్నారు.

## బిచ్కుంద ఏఎంసీ నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/బిచ్కుంద:** బిచ్కుంద వ్యవసాయ మార్కెట్ కమిటీని నూతనంగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మెన్‌గా దొడ్ల కవిత ప్రభాకర్‌రెడ్డి, వైస్ చైర్మెన్‌గా కొంగల శంక ర్‌తో పాటు 16 మంది సభ్యులతో నూతన పాలక మండలిని నియమించింది. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు క్యాంపు కార్యాలయంలో చైర్మెన్, వైస్ చైర్మెన్లకు నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలి యజేశారు.



## సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించాలి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై ఒత్తిడిని తగ్గించా లని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు గోల్కొండ శ్రీధర్ అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లా డారు. మెడికల్ ప్రాబ్లం ఉన్న వారికి సమగ్ర కుటుంబ సర్వేలో నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో ఉపాధ్యాయులకు సిఎల్ అనుమతి ఇవ్వాలని, అవసరమైతే సమగ్ర కుటుంబ సర్వే గడుపు పొడగించాలని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డిఏ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, ఉపాధ్యాక్షులు అంబటి రమేష్, కోశాధికారి పరకాల రవీందర్, పసుల సత్యం పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం... తల్లీ బిడ్డ క్షేమం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** 108 అంబులెన్స్‌లో గర్భిణీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన ఘటన బుధవారం గొల్లపల్లి మండలంలో చోటు చేసుకుంది. వివ రాలు ఇలా ఉన్నాయి జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం రాపల్లి గ్రామానికి చెందిన కర్రె దివ్యకు నెలలు నిండాయి. ఈ బుధ వారం పురిటి నొప్పులు వచ్చాయి. ఎలాంటి వాహనాలు లేకపోవ డంతో గర్భిణీ కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇచ్చారు. దీంతో వాహనం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్న మార్గమధ్యంలో పురిటి నొప్పులు అధికం అయ్యాయి. దీం తో మార్గమధ్యలో ఆంబులెన్స్ ఆపి ఈఎంటి అనిల్, ఆంబులెన్స్ పైలట్ కిషన్ గర్భిణీ కుటుంబ సభ్యుల సహాకారంతో ఆంబులెన్స్‌లోనే సుఖ ప్రసవం చేశారు. దివ్య మగ బిడ్డకు జన్మనిచ్చింది. పైలట్ కిషన్ మాట్లా డుతూ తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారని, చికిత్స నిమిత్తం మాతా శిశు ఆసుపత్రి జగిత్యాలకు తరలించాలని తెలిపారు.

## వివాహ వేడుకల్లో జీవన్‌రెడ్డి...



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నర్సింగుపల్లె గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు గొల్ల పెల్లి లక్ష్మణ్ తిరుమల కూతురు వివాహ మహోత్సవ వేడుకల్లో ఎంఎల్‌సి తాటిపర్తి జీవన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీ ర్వాదించారు. ఎంఎల్‌సి వెంట చెర్పూరి సుభాష్, సుధా నారా యణ, చుంచు అభిలాష్, మాజీ సర్పంచ్ రిక్కల ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు వార్తకు ఫోటో ఉంది

## దుడ్డెల వెంకటయ్య స్తూపం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకుడు స్వర్గీయ దుడ్డెల వెంకటయ్య స్మారక స్థూపం ప్రారంభోత్సవానికి సిపిఐ జాతీయ కార్యవర్గ సబ్యుడు చాడ వెంకటరెడ్డి, చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేత ఐలమ్మలు ముఖ్య అతిధిలుగా హాజరవుతున్నారని తెలిపారు. స్థూపం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన నాయకులు మండల కొమురయ్య, బోయిని అశోక్, బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, దుడ్డెల సమ్మయ్య, విలాసాగర అంజయ్య, గ్రామస్తులు దుడ్డెల అనిల్, మొగిలి ఓదెలు, దుడ్డెల శంకరయ్యలు పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన స్థూపం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. కొడుకులు సుభాష్, శ్రీనివాస్, కోడళ్లు శ్రీవిద్య, అర్చన, కూతరులు తిరుమల, సమ్మక్క, ఇందిరా, దేవేంద్ర, సంపత్‌కుమార్, స్వామి, వనారాజు, కొమురయ్య, మవ నళ్లు, మనవరాళ్లు , కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలం రేవెల్లి గ్రామం లోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆ గ్రామ ప్రభుత్వ పాఠశాల విధ్యా ర్థులు బుధవారం సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు ముల్కల కుమార్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఆయన కొనుగోలు కేంద్రం నిర్వాహకులతో వరి ధాన్యం కొనుగోలు విధానాలపై నిర్వాహ కుల ద్వారా విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సంధ ర్బంగా సిఏ బాగ్య కొనుగోలు విధానాలను విధ్యార్థులకు తెలియ జేస్తూ రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తప్ప , తాలు లేకుండా ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని వివరించారు. సన్న రకాలు మద్దతు ధరతో పాటు అదనంగా ప్రభుత్వం రూ.500 బోనస్‌ను చెల్లిస్తుందన్నారు. హెచ్ఎం ఆనందం, ఉపాధ్యాయులు సుమలత, రోజా రాణి, పద్మ , విధ్యారులున్నారు.

## పర్యటన ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యేకు స్వాగతం

**ప్రజాపక్షం/పిట్లంః** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లండన్ పర్యటన ముగించుకుని బుధవారం తిరిగి స్వదేశానికి వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ చీకోటి మనోజ్‌కుమాతర్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పర్యటన వివరాలు, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

## సర్వేలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి



**ప్రజాపక్షం/పిట్లంః** సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా ఉపాధి తదితర అన్ని రంగాల్లో బీసీలకు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాల కొరకు నిర్వహిస్తున్న ఈ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని జాతీయ బీసీ సంక్షేమసంఘం జిల్లా కార్యదర్శి నీలకంటి సంతోష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం నాడు పిట్లం మండలంలో నిర్వహించిన కుటుంబ సర్వేలో నీలకంటి సంతోష్ పాల్గొన్నారు. ఆయన సర్వే గురించి పిట్లం ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోండి



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలంలో నిరుద్యోగ యువతీయువకుల కోసం వివిధ కోర్సులలో వృత్తినైపుణ్య శిక్షణ ప్రతిమ ఫౌండేషన్ సమన్వయంతో నిరుద్యోగ యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని గీతారెడ్డి అన్నారు.బుధవారం ఆమె ఆదర్శ టైప్ ఇన్సిస్టిట్యూట్ లో విలేకరుల ప్రకటనలో మాట్లాడారు.సీసీ కెమెరాలు,ఎలక్ట్రానిక్,టైలరింగ్ వంటి ఉచిత శిక్షణ ఇస్తామన్నారు.తరువాత వివిధ రంగంలో ఉన్న నైపుణ్యం చూపుంచుకుని ఉపాధి పొందవచ్చునని అన్నారు.మగవారికి హస్టల్ సౌకర్యం ఉంటుందన్నారు.మహిళలకు టైలరింగ్, అదునాతన తరగతి గదులు,ఉచిత భోజన సదుపాయం,స్పోకెన్ ఇంగ్లీష్,వ్యక్తిత్వ వికాస తరగతులు ఉంటాయని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.వివరాల కోసం 7013882822, 9100033082 నంబర్లను గీతారెడ్డి కోరారు.కార్యక్రమంలో ఆదర్శ టైపు ఇన్సిస్టిట్యూట్ సిబ్బంది,నిర్వాహకులు మాజిద్, ఆర్గనైజర్ వెంకటలక్ష్మి ఉన్నారు.

## కృత్రిమ గర్భధారణ ద్వారా మేలుజాతి దూడలు జన్మిస్తాయి





**ప్రజాపక్షం/ఎడపల్లిః** పశువుల్లో లింగ నిర్ధారక వీర్యం ద్వారా కృత్రిమ గర్భదారణ చేస్తే పశువులకు మంచి జాతి ఆడ దూడలు జన్మిస్తాయని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.జగన్నాథ చారి అన్నారు. బుధవారం ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణన శాఖ సంయుక్త సంచాలకులు డా.జగన్నాథ చారి,జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ అధికారి డా.మజీద్‌లు హాజరయ్యారు. పశు సంపద పెంపొందించుకునేందుకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువులకు లింగ నిర్ధారక వీర్యం ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించాలని రైతులకు సూచించారు. దీని ద్వారా మేలు జాతి పశు సంతతి పెరుగుతుందని వివరించారు. రైతులకు పశుగ్రాసల ప్రాముఖ్యత వివరించామన్నారు. జిల్లాలోని అన్ని పశువైద్య కేంద్రాల్లో ఉచితంగా కృత్రిమ గర్భధారణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు గ్రామంలో 59పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 67పశువులకు సాధారణ చికిత్స, 5పశువులకు ఉచితంగా కృత్రిమ గర్భదారణ చేశామన్నారు. పశువైద్య శిభిరంలో మండల పశువైద్య అధికారి డా.ప్రమోద్ కుమార్, పశువైద్య సిబ్బంది మహేందర్, సుశాంత్, పోశెట్టి, మారుతితో పాటు పాడి పశువుల పెంపకందారులు, పాడి రైతులు పాల్గొన్నారు.

## లేజర్ క్లినిక్‌ను అట్టహాసంగా ప్రారంభించిన ఎంపీ అరవింద్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** హైదరాబాద్ నగరాలకు ధీటుగా నిజామాబాద్‌లో స్కిన్ అండ్ హెయిర్, లేజర్ క్లినిక్ ను ప్రారంభించడం అభినందనీయమని ఎంపీ ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. జిల్లా ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బుధవారం నగరంలోని ఖలీల్‌వాడీలోని పాత శీతల్ స్కానింగ్ సెంటర్‌లో యాజమాన్యం నర్సింగ్ డాక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చానుస్ స్కిన్ అండ్ హెయిర్, లేజర్ క్లినిక్‌ను రిబ్బన్ కట్ జ్యోతిప్రజ్వలన చేసి అట్టహాసంగా ప్రారంభించి మాట్లాడారు. స్కిన్, హెయిర్ సమస్యల కోసం హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి చికిత్స పొందే అవసరం లేకుండా హైదరాబాద్‌కు ధీటుగా నగరంలో క్లినిక్‌ను ఏర్పాటు చేసి సేవలందించడం సంతోషకరమని కొనియాడారు. జిల్లా ప్రజలు ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని అతి తక్కువ ప్యాకేజీతో లేజర్ ట్రీట్‌మెంట్ అందిస్తామని నిర్వాహకులు తెలపడం శుభ పరిణామమన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి యాజమాన్యం నర్సింగ్, డాక్టర్ రాజేష్ మాటాడుతూ స్కిన్ అ ండ్ హెయిర్ క్లినిక్‌లో అత్యాధునికమైన పరికరాలతో నిష్ణాతులైన వైద్యులచే చికిత్సను అందించనున్నామన్నారు. హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జరీ, లేజర్ హెయిర్ రిడక్షన్, గ్రోత ఫ్యాక్టర్ కాన్సెంటేట్ మీసో తెరపీ కాక్‌టెయిల్, ప్లేట్‌లెట్ రిచ్ ప్లాస్మా, రెడ్‌లైట్ తెరపీ, మైక్రో నీడ్లింగ్ తెరపీ, కెమికల్ ఫీలింగ్, ఆధునిక లేజర్ చికిత్సలు అన్ని అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు కరుణాకర్, శ్రీశైలం, శ్రీనివాస్, అజయ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజ్‌కుమార్, శశాంక్, దీపిక, యాజమాన్యం కుటుంబ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ లైబ్రరిని ప్రారంభించిన ఎంఈఓ




**ప్రజాపక్షం/బోథ్ :** ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో చదవడం అలవాటు చేయడం ద్వారా వారిని స్వతంత్ర పాఠకులుగా తీర్చిదిద్దవచ్చునని బోథ్ మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి అన్నారు. బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బాలికలు) బోథ్ లో రూమ్ టూ రీడ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్, యూఎస్ఏఐడి వారి సహకారంతో సెరి కార్యక్రమంలో భాగంగా ఎఫ్ఎల్ఎన్ కు అనుబంధంగా విద్యాశాఖ సమన్వయంతో మండల మోడల్ లైబ్రరిని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ మోడల్ లైబ్రరిలో వివిధ రకాల రంగు రంగుల కథల పుస్తకాలు, పఠనా సామాగ్రి ద్వారా విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు పెంపొందించ వచ్చునని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి ఇంటి వద్ద మంచి విలువలతో కూడిన విద్యాభ్యాసం అందించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్టు ద్వారా అన్నీ మండలాలో మోడల్ లైబ్రరి స్కూల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీకొండ సత్యనారాయణ, ఉపాధ్యాయులు రజిత, అనసూయ, బైరి సతీష్ కుమార్, సవిత, నవ్య శ్రీ, తదితరులతో పాటు రూమ్ టు రీడ్ మండల కోఆర్డినేటర్ ఆదిల్ పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వేణుగోపాలస్వామి కళ్యాణం..





**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** అత్యంత వైభవోపేతంగా కన్ను ల పండువగా రుక్మిణి సత్యబామ వేణుగోపాల స్వామి కళ్యా ణం వేడుకలు కన్నులపండువగా బుధవారం నిర్వహించారు.ఎంతో మహాత్యం గల ముచ్చన్నెల వేణుగోపాల స్వామి విషిష్టత సంతరించుకుంది.కార్తిక పౌర్ణమి బ్రహ్మోత్సవ సందర్భంగా గరుడ వాహనంపై రుక్మిణి సత్యబామ సమేత అమ్మవారిని చిన్నరథంపై జిల్లాపరిషత్ పాఠశాల ఎదురు ఉన్న మైదానం గ్రామస్థుల దర్శనం కోసం ఉంచారు. ఆలయ ప్రధాన అర్చకులు నవీన్‌చారి,ఆలయకమిటి చైర్మెన్ గడ్డం జితెందర్,వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌గౌడ్ అద్వర్యంలో ఘనంగా ఎదుర్కోలు నిర్వహించారు.అనంతరం గ్రామంలో శోభాయాత్ర చేస్తూ కళ్యాణ మండపానికి స్వామి వారిని తీసుకువచ్చారు.శోభాయాత్రలో చిన్నారులు ఆటలు ఆడుతూ పాడుతూ దాండియా ఆడారు.చూపరులనందరిని ఆకర్షించారు.వేదపండితులు కళ్యాణాన్ని చేయగా ఆదృశ్యం కన్నుల పండువగా జరిపారు.తదనంతరం డాక్టర్ జి,సత్యనారయణస్వామి అన్నదానం చేశారు. కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్థులు తిలకించారు. కార్యక్రమానికి తాజ మాజి జడ్పిటీసీ చీటిలక్ష్మణ్‌రావు, మాజి సర్పంచ్ నేవూరివెంకట్‌రెడ్డి,డాక్టర్ అభినయ్,బీఆర్ఎస్ నాయకులు సింగిల్విండో చైర్మెన్ గుండారపు కృష్ణరెడ్డి, తోట ఆగయ్య, ప్రజా నాయకులు నర్సయ్య, వంగగిరిధర్‌రెడ్డి, గౌస్, గుండాడి వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగం, బాల్‌రెడ్డి, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, దేవంతం, ఎల్లయ్య, నందికిషన్, రాజం,బాద రమేశ్, శ్రీకాంత్, గ్రామస్థులు వేణుగోపాలస్వామి కళ్యాణం తిలకించారు.

## శుభకార్యంలో కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్‌దేవకి కుమార్తె మధుప్రియసంతోష్ ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందంప్రేమలత, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మాఆనంద్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు ఎడవేన సంపత్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, మైనార్టీ మండల అధ్యక్షుడు వజిద్ పాషా,ఆల్గాం సంపత్, అనుము గోపి,అనుము రామస్వామి,కోల విజయ్,పర్సకిషోర్, కాజిపల్లి మోహన్ రెడ్డి, సర్వారం మోహన్ రెడ్డి, తాళ్ల పెల్లి కుమార్,పంజాల కుమారస్వామి,దొంతుల రాకేష్,కలవేన దేవరాజ్, ఎస్ డి రజాక్,ఆకోజు అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**ప్రజాపక్షం/బోధన్ః** బోధన్ డివిజన్ పరిధిలో అధికారులు నిర్వహిస్తున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో అన్నారు. బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రారంభమైన సర్వే బుధవారం నాటికి 30శాతం పూర్తయ్యిందని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని, సర్వేలో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. సర్వే కొరకు వస్తున్న అధికారులకు ప్రతి ఒక్కరూ సహకరించి కుటుంబ సభ్యుల పేర్లను సర్వే పత్రాలలో నమోదు చేసుకోవాలని సూచించారు. బోధన్ డివిజన్‌లో నిర్వహిస్తున్న సర్వే విధాన్యాన్ని ప్రతిరోజు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, బోధన్ మాజీ మంత్రి, శాసన సభ్యులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి టెలి కాన్సరెన్స్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

## కవితక్క అంటేనే జగిత్యాల జగిత్యాల అభివృద్ధి అంటేనే కవితక్క

**ప్రజాపక్షం/బీర్‌పూర్ః** కవితక్క అంటేనే జగిత్యాల జగిత్యాల అభివృద్ధి అంటేనే కవితక్కని జడ్పీటిసి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండం రోళ్లవాగు ప్రాజెక్టును స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంతసురేష్ రోళ్లవాగును బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నల బాధతోనే రోళ్లవాగును పరిశీలించామని, షట్టర్లు బిగించక నీటి ప్రవాహంతో పోలాలు తడిగా ఉండటంతో హర్వేస్టర్లు రావడానికి ఇబ్బంది మారిందని , కోత కూలీలు చెల్లించలేక రైతులుఇబ్బందిపడుతున్నారని తెలిపారు. 11 నెలల మాసంలో కనీసం ఒక షట్టర్ కూడా బిగించలేని దౌర్భాగ్య పరిస్థితితో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. స్థానిక రైతులు ఆనాటి కవిత ఎంపీ కవితక్కకు రైతులు రాజుల చెరువు గురించి వివరించి సామర్థ్యం పెంచాలని కోరగా వెంటనే స్పందించి 65 కోట్లతో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టును ఆధునీకరించడానికి రైతన్నకు అండగా 135 కోట్లు మంజూర్ చేయడం జరిగింది. రైతులకు వెన్నుదన్నుగా ఉండేదుకు రోళ్లవాగు ప్రాజెక్టును కవితక్క ఆధ్వర్యంలో చేపట్టి రోళ్లవాగు పూర్థిస్థాయిలో పూర్తయిందని తెలిపారు. ఒక్క షట్టరు లేక ఇబ్బంది పడుతున్న మాకు కవితక్క ఉండుంటే రైతన్నకు వెన్నుదన్నుగా ఉండి మా గోసులు అన్ని తీర్చేదని రైతులు బాధ పడుతున్నారు. మళ్లీ మా జగిత్యాల ప్రాంతానికి కవితక్క రావాలని ఇక్కడి రైతులు కోరుకుంటున్నారు. రైతులు , ప్రజలు, నాయకులు కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి కొల్మ్మల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ మెరుగు రాజేశం, నాయకులు సతీష్, సుధాకర్, వెంకటేష్, సుదర్శన్, చంద్రయ్య, అశోక్, రాజన్న, రాజేంధర్, పోశాలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.